Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శుక్రవారం, జులై 11, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## యూరప్‌లో వడగాడ్పుల మరణ మృదంగం



లండన్: యూరప్ దేశాల్లో ఎండల తీవ్రతకు జనం పిట్టల్లా రాలిపోతున్నారు. ప్రధానమైన 12 యూరప్ నగరాల్లో కేవలం పది రోజుల వ్యవధిలోనే ఏకంగా 2,300 మరణాలు నమోదయ్యాయి. ఇందులో మూడింట రెండొంతుల మరణాలకు వాతావరణ మార్పులే కారణమని ఓ అధ్యయనం తేల్చింది. తాము వేసిన మరణాల అంచనాలు స్వతంత్ర సంస్థల నుంచి సేకరించినవని, ప్రభుత్వాల పరంగా గణాంకాలు అందేందుకు సమయం పట్టొచ్చని పరిశోధకులు తెలిపారు.




స్థానిక ఎన్నికల్లో

# బీసీలకు 42% కోటా

**పంచాయతీరాజ్ చట్ట సవరణకు త్వరలో ఆర్డినెన్స్.. సీఎం అధ్యక్షతన జరిగిన భేటీలో కేబినెట్ కీలక నిర్ణయాలు**

**వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం, వాకిటి.. త్వరలో 22,033 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు**

**అమిటీ, సెయింట్ మేరీస్ విద్యా సంస్థలకు వర్సిటీ హోదా.. పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ సత్వరమే పూర్తి**

**మత్స్యశాఖ బడ్జెట్ రూ.19 కోట్ల నుంచి రూ.122 కోట్లకు పెంపు.. గోశాలల ఏర్పాటు,నిర్వహణపై సీఎస్ నేతృత్వంలో కమిటీ**

**'ఆధార్'తో ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరుపై సమీక్ష**

హైదరాబాద్: రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే ఆధారంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణకు త్వరలో ఆర్డినెన్స్ తీసుకురావాలని తీర్మానించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో సమావేశమైన కేబినెట్.. పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీ అనంతరం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి విలేకరులకు వివరాలు వెల్లడించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీతో పాటు కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో కుల గణన నిర్వహించడాన్ని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును శాసనసభలో ఆమోదించి, గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయం గుర్తు చేశారు. సీఎం, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, ఇతర మంత్రులు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ పలువురు కేంద్రమంత్రులు, సంబంధిత అధికారులతో దీనిపై అనేకసార్లు చర్చించినా కొర్రీలు వేస్తూ కాలయాపన చేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ భేటీకి అడ్వొకేట్ జనరల్‌ను కూడా ఆహ్వానించి ఆయన సలహాలు తీసుకుని, న్యాయపరమైన చిక్కులు రాకుండా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎన్నికలకు ఇబ్బందులు ఎదురవకుండా రాజకీయ పార్టీలు కూడా చిత్తశుద్ధితో సహకరించాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఈడబ్ల్యూఎస్ కోటాతో కలిపి ఇప్పటికే రాష్ట్రంలో 62 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, రిజర్వేషన్లపై 50 శాతం క్యాప్ నిబంధన దేశంలో ఎప్పుడో పోయిందని అన్నారు.

### కేబినెట్ నిర్ణయాలు 96% అమలు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దీనికి ముందు వరకు జరిగిన 18 మంత్రివర్గ సమావేశాల్లో 327 అంశాలపై చర్చించి 321 అంశాలపై నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి పొంగులేటి

(మిగతా 2వ పేజీలో)

# 44కు చేరిన కల్తీ కల్లు బాధితులు

నిమ్స్‌లో కోలుకున్న 27 మంది

నలుగురికి ఇంకా కొనసాగుతున్న డయాలసిస్

నిమ్స్‌లో బాధితులను పరామర్శించిన మంత్రి దామోదర

కల్లులో నెఫ్రోటాక్సిక్స్ కలవటం వల్లే ప్రమాదం

బాధితుల రక్తంలో భారీగా సీరం క్రియాటినైన్: వైద్యులు

ఘటనపై నివేదిక కోరిన మానవ హక్కుల కమిషన్



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కు పెరిగింది. కల్తీ కల్లు తాగి ఇప్పటికే ఆరుగురు మరణించిన విషయం తెలిసిందే. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్పను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మీడియాతో మాట్లాడుతూ.. నిమ్స్‌లో 31 మంది

(మిగతా 2వ పేజీలో)

# 'ఫీజు'లపై జూన్‌లోగా నిర్ణయం తీసుకోలేరా?

**ఏటా ఇదో ప్రహసనంలా మారిందంటూ హైకోర్టు వ్యాఖ్య**

**ఫీజు పెంపు కోరుతూ ఇంజినీరింగ్ కాలేజీల పిటిషన్లపై విచారణ**

**టీఏఎఫ్ఆర్‌సీ తీరుపై అసంతృప్తి..**

**నేడు మధ్యంతర ఉత్తర్వులిస్తామని వెల్లడి**



హైదరాబాద్: ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై జూన్‌లోగా నిర్ణయం తీసుకోలేరా? అని తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ)పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏటా ఫీజుల అంశం ఓ ప్రహసనంలా మారిందని.. కౌన్సెలింగ్ ముగిసి తరగతులు మొదలయ్యే వరకు తేల్చకుండా కమిటీ వ్యవహరిస్తోందని విమర్శించింది. సీట్లు, ఫీజులు.. ఇలా ఏదో ఒక కారణంతో ఏటా కాలేజీలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం సర్వసాధారణంగా మారిందని వ్యాఖ్యానించింది. నెలలుగా జరుగుతున్న అంశంలో లంచ్ మోషన్ రూపంలో పిటిషన్లు వేయడంపై కాలేజీల తీరును తప్పుబట్టింది. ఫీజుల పెంపుపై శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పింది. ఫీజుల పెంపునకు ప్రభుత్వం నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ పలు ఇంజనీరింగ్ కాలేజీలు హైకోర్టులో లంచ్ మోషన్ రూపంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ కె.లక్ష్మణ్ గురువారం విచారణ చేపట్టారు. కాలేజీల తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ 2024 డిసెంబర్‌లోనే ఇంజనీరింగ్ కళాశాలలు ప్రతిపాదనలు సమర్పించాయన్నారు. మార్చిలో భేటీ అయిన కమిటీ ఆ ప్రతిపాదనలకు అంగీకరించిందని చెప్పారు. దీనికి రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలే సాక్ష్యమన్నారు. దీంతో రిజిస్టర్‌ను వెంటనే కోర్టు ముందు ఉంచాలని అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. అనంతరం టీఏఎఫ్ఆర్‌సీ తరఫు సీనియర్ న్యాయవాది శ్రీరఘురాం వాదనలు వినిపిస్తూ కాలేజీలు లాభాపేక్షతో పనిచేయరాదంటూ సుప్రీంకోర్టు గతంలో చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. కాలేజీల ప్రతిపాదనలపై నిర్ణయం తీసుకోవడానికి

(మిగతా 2వ పేజీలో)

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల కేసులో రంగంలోకి ఇడి



హైదరాబాద్ : బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల కేసులో ఇడి రంగంలోకి దిగింది. బెట్టిం గ్ యాప్స్ ప్రమోషన్లకు పాల్పడిన సినిమా, టీవీ సెలబ్రిటీలపై ఇడి చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు 29 మంది సెలబ్రిటీలతో పాటు వారు ప్ర మోట్ చేసిన కంపెనీలపై కేసులు నమోదు చేసిం ది. వీరిలో సినీ నటులు విజయ్ దేవరకొండ, రా నా, మంచు లక్ష్మి, ప్రకాశ్‌రాజ్ , నిధి అగర్వాల్ , అనన్య నాగళ్ల, శ్రీముఖితో పాటు పలువురిపై సైబరాబాద్ పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి వి చారణ జరపనుంది. సినీ సెలబ్రిటీలు, యూ ట్యూ బర్స్ , ఇన్ ఫ్లూయెన్సర్లను మనీ ల్యాడరింగ్ నేరం కింద విచారించనుంది. ఈ సెలబ్రిటీలు భారీ మొ త్తంలో పారితోషికాలు తీసుకుని, నిషేధిత బెట్టిం గ్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారన్నది ఆ రోపణ. వీరి ప్రచారం కారణంగా ఎంతోమంది యువత

(మిగతా 2వ పేజీలో)




# ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు ఝలక్!

హైదరాబాద్: తెలంగాణలో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ క్రమంలో సిట్ అధికారులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయనున్నట్టు సమాచారం. ఈ మేరకు డీసీపీ విజయ్‌కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. అయితే, గతంలో ప్రభాకర్ రావును అరెస్ట్ చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టును సిట్ అధికారులు కోరనున్నారు. ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభాకర్ రావును కస్టడీకి తీసుకోవాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా..

(మిగతా 2వ పేజీలో)



వాయిస్ టుడే
శుక్రవారం, జూలై 11, 2025

## 44కు చేరిన కల్తీ కల్లు బాధితులు

చికిత్స పొందుతున్నారని, వీరిలో 27 మంది కోలుకున్నట్లు తెలిపారు. వీరిని శుక్రవారం నుంచి దశలవారీగా డిశ్చార్జి చేస్తారని వెల్లడించారు. నాలుగైదు రోజుల్లో అందరూ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యే అవకాశం ఉందని చెప్పారు. నలుగురు బాధితులకు డయాలసిస్ కొనసాగుతోందని తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు బాధితులు చికిత్స పొందుతున్నారని, మరో ఏడుగురు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేరినట్లు వివరించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మంత్రి వెంట నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ డా.నిమ్మ సత్యనారాయణ, ఏఎంఎస్ డా.చరణ్‌రాజ్ తదితరులు ఉన్నారు.

**నెఫ్రోటాక్సిక్స్ వల్లే..**

కల్లులో నెఫ్రోటాక్సిక్స్ (కొన్ని ఔషధాలు, ఇతర కెమికల్స్ కలి సి కిడ్నీలపై చెడు ప్రభావం చూపటం) కలవటం వల్లనే అది తాగినవారు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని వైద్యులు తెలిపారు. బాధితుల రక్తంలో సీరం క్రియాటినైన్ భారీగా పెరగడంలో వారి కిడ్నీల పనితీరుపై ప్రభావం పడిందని నిమ్స్ వైద్యు లు వెల్లడించారు. సాధారణంగా కల్లులో మత్తు కోసం డైజోఫాం, క్లోరోహైడ్రేట్, తీపి కోసం శాక్రిన్, నురగ కోసం అమ్మోనియం లాంటివి కలుపుతుంటారు. ఈ కల్లులో నెఫ్రోటాక్సిక్స్ కలవటం వల్లే ఎక్కువ మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కొందరు మరణించారు. కండరాలపై శ్రమ పెరిగినప్పుడు శరీరంలో ఉత్పత్తి అయ్యే క్రియాటినైన్‌ను మూత్రపిండాలు రక్తం నుంచి శుద్ధి చేసి బయటకు పంపిస్తాయి. కానీ, ఈ క్రియాటి నైన్ అసాధారణంగా పెరిగిపోయినప్పుడు కిడ్నీలే దెబ్బతింటాయి. అప్పుడు ఈ వ్యర్థ పదార్థం గుండె, మెదడుతోపాటు ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుందని నిమ్స్ అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చరణ్‌రాజ్ వివరించారు. అలాంటి సమయంలో వెంటనే డయాలసిస్ చేయకపోతే వ్యక్తి మరణించే ప్రమాదం ఉంటుందని తెలిపారు.

**సమగ్ర నివేదిక ఇవ్వండి: మానవ హక్కుల కమిషన్**

కల్తీ కల్లు సేవించి ఆరుగురు మృతి చెందిన ఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై 20వ తేదీలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించింది. న్యాయవాది ఇమ్మనేని రామరావుతో పాటు పలువురు ఫిర్యాదు చేయటంతో ఈ ఘటనపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ స్పందించింది. కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్, సభ్యులు శివాది ప్రవీణ, బి.కిషోర్‌లతో కూడిన బెంచ్ గురువారం విచారణ చేపట్టి పోలీసులకు పలు ఆదేశాలిచ్చింది.

## ఉత్తర భారతంలో భూకంపం

ఢిల్లీ: ఉత్తర భారతంలోని ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానాలో భూకంప సంభవించింది. భూమి కంపించడంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.4గా నమోదైందని భూపరిశోధన అధికారులు వెల్లడించారు. భూకంపం కేంద్రం హర్యానాలోని ఝజ్జర్ ప్రాంతంలోని పది కిలో మీటర్ల లోతులో ఉన్నట్టు వెల్లడించింది. భూకంప తీవ్రత స్వల్పంగా ఉండడంతో ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని సమాచారం.

## ఐదేళ్లలో వెయ్యి కొత్త రైళ్లు..
# 2027 నాటికి బుల్లెట్ రైలు

వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్షంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతుల ద్వారా ప్రపంచం లోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైల్వే ద్వారా సరకు రవాణా కారణంగా భారీగా ఆదాయం సమకూరనుందని చెప్పారు. ఇది దేశ వ్యవస్థకు ఊతం ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గత 11 ఏళ్లలో దేశ వ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశం లోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని తెలిపారు. ఒక్క ఏడాది లోనే 5300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని తెలిపారు. ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 1500 లోకోమోటివ్‌లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని , ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగన్ల కంటే అధికమని వివరించారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టుబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఎగబాకాయని , అందులో రూ.20 వేల కోట్లు %ూ% పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామని, ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన సంఘటనలు 170 నుంచి 30 కి తగ్గాయని తెలిపారు. మొత్తంగా పరిశీలిస్తే రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్‌గ్రేడ్ చేయడం, పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతిరోజూ సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాలు నివారించడం సాధ్యమైందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు.

## 'ఫీజు'లపై జూన్‌లోగా నిర్ణయం తీసుకోలేరా?

సమయంపట్టే అవకాశం ఉన్నందున బ్లాక్ పీరియడ్ (2022-23 నుంచి 2024-25)లోని ఫీజులనే 2025%-%26కు కమిటీ సిఫార్సు చేసిందన్నారు. మధ్యంతర ఉత్తర్వుల్లో పెంపునకు అనుమతిస్తే తీర్పు విరుద్ధంగా వచ్చినా తిరిగి విద్యార్థులకు చెల్లించబోరని పేర్కొన్నారు.

**70 శాతం పెంపు కోరుతున్నారు..**

ప్రభుత్వం తరపున స్పెషల్ జీపీ రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ కమిటీ ప్రతిపాదనలను ఆమోదించడం మాత్రమే సర్కార్ బాధ్యతన్నారు. కొన్ని కాలేజీలు 70 శాతం వరకు పెంపును కోరుతున్నాయని.. ఆ మేరకు పెంపునకు అనుమతిస్తే విద్యార్థులపై భారీగా భారం పడుతుందని నివేదించారు. దీనివల్ల లక్షన్నర మంది విద్యార్థులు ప్రభావితం అవుతారన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడేళ్లకోసారి ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా ఆ మేరకు చర్యలు తీసుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో ప్రతిపాదనలు పంపిస్తే జూన్ వరకు ఏం చేశారని టీఏఎఫ్‌ఆర్‌సీని ప్రశ్నించారు. మార్చిలో నోటిఫై చేసినప్పుడు కాలేజీలైనా తెలుసుకోవాలని కదా అని వ్యాఖ్యానించారు. కౌన్సెలింగ్, అడ్మిషన్ల సమయం దాకా కాలయాపన చేయడాన్ని తప్పుబట్టింది. హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీ ఉన్నా ప్రతిపాదనలపై ఆలస్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించింది. శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కాగా, కేశవ్ మెమోరియల్ పిటిషన్‌ను మరో న్యాయమూర్తి ముందు ఉంచాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు. ఫీజుల పెంపునకు టీఏఎఫ్‌ఆర్‌సీ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ సీబీఐటీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఫీజు పెంపునకు అనుమతించారు. బీఈ, బీటెక్‌కు రూ. 2,23,000, ఎంటెక్‌కు రూ. 1,51,600, ఎంబీఏ, ఎంసీఏకు రూ. 1,40,000 పెంచాలని.. ఈ మేరకు టీజీఈఏపీసీఈటీ అడ్మిషన్లలో మార్పు చేయాలని కన్వీనర్‌ను ఆదేశించారు. 2025%-26, 2027-%28 బ్లాక్ పీరియడ్‌కు ఈ ఫీజులు వర్తిస్తాయని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేశారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కోటా

వెల్లడించారు. తాజాగా జరిగిన 19వ సమావేశంలో ఆ నిర్ణయాల అమలులో పురోగతిపై విస్తృతంగా చర్చించామని, 96 శాతం అంశాలకు సంబంధించి జీవోలు జారీ చేసి అమలు దశకు తీసుకెళ్లినట్టు తేలిందని చెప్పారు. కాగా ప్రతి రెండు వారాలకు ఒకసారి కేబినెట్ సమావేశం నిర్వహించాలన్న ప్రభుత్వ ఆలోచన మేరకు మళ్లీ ఈ నెల 25న మంత్రివర్గ భేటీ జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి 3 నెలలకోసారి ఆ కాల వ్యవధిలో జరిగే ఆరు కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును సమీక్షించాలని కూడా నిర్ణయించామని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు చేరవేసే వ్యవస్థ పనితీరును మళ్లీ కేబినెట్‌లోనే ఇలా సమీక్షించడం దేశంలోనే తొలిసారి అని అన్నారు.

**ఈ వర్సిటీల్లో రాష్ట్ర విద్యార్థులకు 50% సీట్లు**

రాష్ట్రంలోని అమిటీ, సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ విద్యా సంస్థలకు వర్సిటీలుగా గుర్తింపు కల్పించాలని కేబినెట్ నిర్ణయించినట్టు పొంగులేటి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 15 ఉత్తమ వర్సిటీల్లో అమిటీ 11/12వ స్థానంలో ఉందన్నారు. సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీ సైతం అన్ని రంగాల్లో నైపుణ్యాభివృద్ధికి శిక్షణ ఇవ్వనుందని చెప్పారు. సీఎం, డిప్యూటీ సీఎం, సీఎస్ చొరవతో ఈ వర్సిటీల్లో రాష్ట్ర విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయించడానికి ఆ సంస్థల యాజమాన్యాలు అంగీకరించాయని తెలిపారు.

**మార్చిలోగా మొత్తం లక్ష ఉద్యోగాల భర్తీ**

ఈ ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, వీటితో పాటు మరో 17,084 ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉందని పొన్నం చెప్పారు. ఇక కొత్తగా 22,033 ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్లు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని, ఈ మేరకు జాబ్ కేలెండర్ సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. వచ్చే మార్చిలోగా మొత్తం లక్ష ఉద్యోగాలను భర్తీ చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించామన్నారు. ఎస్సీల వర్గీకరణ సమస్యతో నోటిఫికేషన్ల జారీలో కొంత జాప్యం జరిగిందని ఆయన వివరించారు.

- రాష్ట్రంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన మిగులు భూసేకరణను సత్వరం పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. అనంతరం ఆ ప్రాజెక్టుల పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్టు పొంగులేటి వెల్లడించారు.
- గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జెడ్పీటీసీలకు జిల్లా యూనిట్‌గా, జెడ్పీ చైర్మన్లకు రాష్ట్రం యూనిట్‌గా పరిగణించి బీసీ రిజర్వేషన్లు కల్పిస్తారు.
- సంగారెడ్డి జిల్లాలో ఇటీవల కొత్తగా ఏర్పడిన జిన్నారం, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలో చేర్చే 18 గ్రామ పంచాయతీలను డీ లిస్టింగ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.




**4 చోట్ల అత్యాధునిక గోశాలలు**

రాష్ట్రంలో అధునాతనంగా గోశాలల ఏర్పాటు, నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ కమిటీ వచ్చే కేబినెట్ సమావేశంలోపు తమ నివేదికను అందించాలని గడువు నిర్ణయించింది. సీఎం ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ రూపొందించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను, కొత్తగా నిర్మించే గోశాల డిజైన్లను మంత్రివర్గ భేటీలో ప్రదర్శించారు. రాష్ట్రంలో 306 గోశాలలున్నాయి. కగా హైదరాబాద్‌లో ఎన్కేపల్లి, వెటర్నరీ యూనివర్సిటీ, వేములవాడ, యాదగిరిగుట్టలో అత్యాధునికంగా గోశాలలు నిర్మించాలని నిర్ణయించారు. వీటితో పాటు రాష్ట్రంలో ఉన్న గోశాలల రిజిస్ట్రేషన్లు, వాటి నిర్వహణపై సమగ్ర విధాన పత్రం రూపొందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మత్స్యకార సొసైటీలకు పర్సన్ ఇన్‌చార్జిలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. చెరువులు, కుంటల్లో 80%-%110 మి.మీ. సైజు గల 82 కోట్ల చేప పిల్లలను విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన బడ్జెట్‌ను రూ.19 కోట్ల నుంచి రూ.122 కోట్లకు పెంచాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

**ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెంపునకు సంస్కరణలు**

- వివిధ ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరును సమీక్షించేందుకు వీలుగా వారి ఆధార్, పూర్తి వివరాలు సేకరించాలని ఆర్థిక శాఖను మంత్రివర్గం ఆదేశించింది.
- ప్రభుత్వ ఉద్యోగుల హాజరుతో పాటు విధి నిర్వహణలో జవాబుదారీతనం పెంచేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఉద్యోగులకు సంబంధించి నియమించిన అధికారుల కమిటీకి ఈ బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. రెండు నెలల్లో పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని కమిటీని ఆదేశించింది.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల కేసులో రంగంలోకి ఇడి

ఈ యాప్‌ల బారిన పడి, ఆర్థికంగా చితికిపోయి ఆత్మహ త్యలకు పాల్పడ్డారని పోలీసులు తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొ న్నారు. ఈ కేసులో యాం కర్లు శ్రీముఖి, వర్షిణి సౌందర రాజన్, సిరి హనుమంతుతో పాటు పలువురు బుల్లితెర నటులు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్ల ను కూడా చేర్చారు. తెలంగాణ గేమింగ్ చ ట్టం, ఐటి చట్టం లోని వివిధ సెక్షన్ల కింద హైదరాబాద్ పోలీసులు కేసు నమో దు చేయగా, ఇప్పుడు ఇడి దర్యాప్తుతో ఈ కేసు మరింత తీవ్రరూపం దా ల్చింది. త్వరలోనే వీరందరినీ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. మార్చి నెలలో బె ట్టింగ్ యాప్స్ వ్యవహారం వెలుగు చూసిన విష యం తెలిసిందే. ఈ ఉదంతంలో సినీ ప్రముఖు లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూ యెన్సర్లు సహా మొత్తం 25 మందిపై పోలీసులు కేసు నమో దు చేశా రు. వీరిపై హైదరాబాద్ మియాపూర్ వాసి ప్రమో ద్ శర్మ చేసిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసారు. అయితే ఈ వ్యవహారంలో మనీలాండరిం గ్ జరిగినట్లు ఇడి అధికారులు గుర్తించారు. పోలీసుల ఎఫ్ఐఆర్ నమోదు ఆధారంగా తాజాగా ఇడి విచారణ కొనసాగనున్నది. ఇడి కేసులు నమోదు చేసిన 29 మందిలో రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రా జ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత సు భాశ్, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసం తి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పాండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, భయ్యా సన్నీ యాదవ్, శ్యామల, తేజ, రీతూ చౌదరి, బందరు శేషాయని సుప్రీత, కిర ణ్ గౌడ్, అజయ్, సన్నీ, సుధీర్, లోకల్ బాయ్ నాని ఉన్నారు. వీరిపై ఇది వరకే సైబరాబాద్ పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్‌లు 318(4), 112, 49, తెలంగాణ గేమింగ్ యాక్ట్ సెక్షన్‌లు 3, 3(ఎ), 4, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) యాక్ట్ సెక్షన్ 66(డి) కింద నమోదు చేశారు. ఈ యాప్స్ పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్ 1867ను ఉల్లంఘిస్తున్నాయని, ఆర్థిక నష్టాలతో పాటు సామాజిక హాని కలిగిస్తున్నాయని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈడీ ఈ కేసును ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఎ) కింద దర్యాప్తు చేస్తోంది. ఈ ప్రచారాల ద్వారా భారీ మొత్తంలో డబ్బు చలామణీ, మనీ లాండరింగ్ జరిగి ఉండవచ్చని ఇడి అనుమానిస్తోంది.

## మా చరిత్రను తొలగిస్తే
# ఇక మేమెవరం?
### ::: ప్రధాని మోదీకి కేటీఆర్ ట్వీట్



హైదరాబాద్: భారతదేశ చిత్రపటం నుంచి తెలంగాణను తొలగించడం ఏంటని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మాధవ్ బహుమతిగా ఇచ్చిన మ్యాపులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని మాత్రమే చూపించడం దారుణమన్నారు కేటీఆర్. ఇలా తమ చరిత్రను తొలగిస్తే ఇక మేమెవరం? అని నేరుగా ప్రధాని మోదీకే ట్వీట్ చేశారు కేటీఆర్. తెలంగాణ అస్తిత్వాన్ని భౌగోళిక గుర్తింపుని గుర్తించకపోవడం బీజేపీ అధికారిక విధానమా? అని ప్రధాని నరేంద్ర మోదీని ప్రశ్నించారు కేటీఆర్. ఈ మేరకు పలు పశ్నలు సంధించారే కేటీఆర్. 'దశాబ్దాలపాటు తెలంగాణ సాంస్కృతిక గుర్తింపు కోసం, చరిత్రలో తమకు సరైన చోటు దక్కడం కోసం, ప్రత్యేక భౌగోళిక గుర్తింపు, ప్రత్యేక రాష్ట్రం కోసం ఎనలేని పోరాటాలు చేసింది తెలంగాణ గడ్డ. అయితే మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మా సాంస్కృతిక గుర్తింపుని అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేసేలా భారతదేశ చిత్రపటాన్ని ఉపయోగించారు. బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ బహుమతిగా ఇచ్చిన మ్యాపులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని మాత్రమే చూపించడం దారుణం. తెలంగాణ రాష్ట్రం అస్తిత్వాన్ని లెక్కచేయకుండా చేసిన చర్య మమ్మల్ని తీవ్రంగా బాధించింది. ఇది పూర్తిగా అనుచితమైంది. భారతదేశ చిత్రపటం నుంచి మా చరిత్రనే తొలగిస్తే మేమెవరం?, ఇది మీ పార్టీ అధికారిక అభిప్రాయమా?, లేదా ఈ చర్య కేవలం ఒక పొరపాటా అనే విషయంపై మీరు వెంటనే స్పష్టత ఇవ్వాలి. ఇది తెలంగాణ ప్రజల త్యాగాలు, రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటాలను, బలిదానాలను అగౌరవపరచడమే కాకుండా మా చరిత్రను నిర్లక్ష్యం చేసిన బిజెపి నేతలు క్షమాపణ చెప్పాలి. పొరపాటైతే, తెలంగాణ ప్రజలని అపహాస్యం చేసినందుకు మీ పార్టీ నాయకత్వం వెంటనే క్షమాపణ చెప్పాలి' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు ఝలక్!

ఇప్పటికే ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ల్యాప్‌టాప్, ఫోన్‌ను సిట్ అధికారులు సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావు డేటా కీలకంగా మారనుంది. వీటి నుంచి డేటాను సేకరించి పనిలో అధికారులు ఉన్నారు. ప్రభాకర్ రావు ల్యాప్‌టాప్, ఫోన్‌ను ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌కి సిట్ అధికారులు పంపించారు. ఈ క్రమంలో 2023 అక్టోబర్ నుండి మార్చి15 వరకు కాల్ డేటాను బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ప్రభాకర్ రావు.. పలువురు బీఆర్ఎస్ నేతలతో, పోలీసు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపినట్టు సిట్ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఇక, ఇప్పటికే నిందితులు, బాధితుల స్టేట్మెంట్ ఆధారంగా సిట్ అధికారులు ప్రభాకర్ రావును విచారిస్తున్నారు. రేపు మరోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు రానున్నారు. 2023 నవంబర్ 15 నుండి 30 వరకు అందిన సర్వీసు ప్రొవైడర్ డేటాలో 618 ఫోన్ నెంబర్లను సిట్ గుర్తించినట్టు తెలుస్తోంది. మరోవైపు.. ధ్వంసమైన హార్డ్ డిస్కులలో ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన డేటా ఉన్నట్టు సమాచారం. దీంతో, సిట్ అధికారులు.. హార్డ్ డిస్కుల పైన ఆశలు పెట్టుకున్నారు. డేటా రిట్రైవ్, హార్డ్ డిస్కులోని రహస్యాలపై సిట్ ఆరా తీస్తోంది.

## నిజమే.. మేం జాగీరుదారులం కాదు
### కాపలాదారులం.. తెలంగాణ తల్లి వాకిట జాగిలాలం
### భుజాలు తడుముకొని రాధాకృష్ణ నేరాన్ని అంగీకరించారు
### కులచట్రంలో ఇరుక్కుని ఉండటమే ఆయన మరుగుజ్జుతనం
### కేసీఆర్ దయాగుణం వల్లే నువ్వు..
### చంద్రబాబు బయట ఉన్నారు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్: ప్రపంచమంతా కుల, మతాల గోడల్ని బద్దలు కొట్టి నాగరికత వైపు వెళుతుంటే..ఆంధ్రజ్యోతి పత్రికాధిపతి రాధాకృష్ణ ఇంకా కులచట్రంలోనే ఇరుక్కుని మరుగుజ్జుతనంతో వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. కొత్తపలుకు పేరిట ఇటీవల ఆంధ్రజ్యోతిలో తనను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై జగదీశ్‌రెడ్డి గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. 'పోలీసులకు దొరికినప్పుడు దొంగ తత్తరపడినట్టు రాధాకృష్ణ రాతల్లోనూ అలాంటి ధోరణే కనిపిస్తోంది. భుజాలు తడుముకుని నేరాన్ని తన రాతల్లో రాధాకృష్ణ అంగీకరించాడు. హైదరాబాద్‌తో సహా తెలంగాణలో స్థిరపడిన వారందరూ చంద్రబాబు కంటే కేసీఆర్ పాలనలో సంతోషంగా స్వేచ్ఛగా ఉన్నారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని చంద్రబాబు నేరుగా కేసీఆర్‌తో ఢీకొన్నా సెటిలర్లు కేసీఆర్ వెంట నిలిచారు. 2023లోనూ అవే ఫలితాలు పునరావృతం అయ్యాయి. ఇక్కడ స్థిరపడిన ఆంధ్ర ప్రజలకు చంద్రబాబు, నువ్వు టేకేదారులు అని చెప్పుకున్నా..తిరస్కరించిన సంగతి గుర్తు పెట్టుకోండి. మొదటి నుంచి తెలంగాణను వ్యతిరేకిస్తున్న ఏపీకి చెందిన ఓ వర్గంవారు ఇక్కడి నాయకుల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. వాళ్ల మీడియా ముసుగులు తొలగించి భరతం పడతామని నేను చెప్పాను. తమ అభిమాన నాయకుల వ్యక్తిత్వ హననంపై అభిమానులు, కార్యకర్తలు చేసిన చిన్న నిరసన మాత్రం మీకు చాలా పెద్దదిగా కనపడింది'అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాధాకృష్ణ రాతల్లో పేర్కొన్నట్టు 'నిజమే మేము జాగీరుదారులం కాదు.. తెలంగాణతల్లి వాకిట జాగిలాలం, కాపలాదారులం'అని జగదీశ్‌రెడ్డి ప్రకటించారు.

**కేసీఆర్ దయాగుణం వల్లే బయట ఉన్నారు**

'ఉద్యమ సందర్భంలో మీరెంత విషం చిమ్మినా, తెలంగాణ ఏర్పడిన తర్వాత మంత్రివర్గంపై, శాసనసభపై మీరు దిగజారి మాట్లాడినా ఏ విచారణ అక్కర లేకుండా, మిమ్మల్ని 100 సార్లు జైలుకు పంపే అవకాశం వచ్చినా కేసీఆర్ క్షమాభిక్ష, దయాగుణం వల్లే బయట ఉన్నావు. మీతోపాటు మీ గురువు చంద్రబాబును జైలుకు పంపే అవకాశం వచ్చినా వదిలేయడం కేసీఆర్ గొప్పతనం. మోదీ అండ, చంద్రబాబు చెంతన ఉన్నారని, తెలంగాణ సీఎం చెప్పుచేతుల్లోనే ఉన్నారని, ఉడత ఊపులకు భయపడనని హూంకరించిన మీరు వందలమంది పోలీసులను కాపలా తెచ్చుకున్నారు. వాళ్లను, వీళ్లను బతిమాలి జరగని దాడికి ఖండనలు ఇప్పించుకుంటున్న తీరు ఏ ఊపులకు మీరు భయపడుతున్నారో అర్థమవుతుంది. సాధారణంగా మరుగుజ్జు అంటే సహజత్వానికి భిన్నంగా ఉండడం, ఎదగాల్సిన స్థాయిలో ఎదగకపోవడం లేక మానసికంగా వికసించకపోవడం. తెలంగాణ వికాసం కోసం పోరాటం చేసిన నా పరిపక్వత, రాజకీయ ప్రస్థానమేంటో అందరికీ తెలుసు. రామోజీరావుతో పోల్చుకొని పోటీపడి ఆయన పోయిన తర్వాతనైనా ఆ పీఠంలో కూర్చుందామనుకొని, ఎక్కడికో చేరుకుందామనుకొని.. అదీ చేరుకోలేకపోయావనే బాధ నీలో కనిపిస్తోంది. ఇంకా జర్నలిజం ఓనమాలలోనే ఉన్న వానికి పాపులారిటీ వస్తుందని, పోటీకొస్తున్నాడని భయపడి లేని దాడిని సృష్టించుకొని నీవు చేస్తున్న హంగామా నీ మరుగుజ్జుస్థాయికి నిదర్శనం. మీడియా అనుకొని నమ్మి బెదిరింపులు లేదా మీ బ్లాక్‌మెయిల్‌తో మీ స్టూడియోకు వచ్చిన సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, వ్యాపార ప్రముఖులు, సినీతారలు, ఇతర ప్రముఖులతో ప్రవర్తించే తీరు, జుగుప్సాక రమైన ప్రవర్తన అహంకారానికి నిదర్శనం. చాలామంది మహిళా సెలబ్రిటీలు మీ ఇంటర్వ్యూకు రావడానికి భయపడుతున్నారనేది వాస్తవం'అని జగదీశ్‌రెడ్డి తన ప్రకటనలో రాధాకృష్ణ తీరును ఎండగట్టారు.

# నాచారం మహంకాళి దేవాలయం నూతన కమిటీని సన్మానించిన పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– నాచారం మహంకాళి దేవాలయం అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ ధర్మ కర్తలు బాధ్యతతో కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. గురువారం

ఉప్పల్ నియోజకవర్గ నాచారం మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి దేవాలయం ఎండోమెంట్, ప్రభుత్వ సహకారంతో నూతన చైర్మన్ లను గురువారం గణంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా దేవాలయ చైర్మన్ గా ఎన్నికైన వారు దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దేవాలయం అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం పాలక కమిటీకి ఉన్నదని పేర్కొన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు తాను తోడ్పడుతూ నాచారం ప్రజలు ఆకాంక్షించిన రీతిలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న మహంకాళి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ప్రజల భక్తుల అభీష్టం మేరకు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని కమిటీకి సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో గొప్ప పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అద్భుతమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందని పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ గా మెతుకు శ్రీనివాస్ రెడ్డి , ధర్మకర్తలు,నెమలికొండ సునీల్ రెడ్డి, టి హెచ్ బాలరాజు, ఈ కృష్ణ యాదవ్, టీ ఉమ,తేనీరు రాకేష్, నర్సింగరావు, శ్రీమంతు గౌడ్, ఈవో వెంకన్న,నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రకాష్ రెడ్డి,కోఆర్డినేటర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, నూతల కంతి రాజు, మహేష్ యాదవ్, క్రాంతి కుమార్, లీల,భారతమ్మ, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేసిన కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి

### బస్తీ బాట కార్యక్రమం లో భాగంగా రహమత్ నగర్ డివిజన్లో పర్యటించిన కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ 10 జులై (వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్ కార్మిక నగర్ కు చెందిన 1:హసీనా కు 47.500 రూ 2: హెచ్ఎఫ్ నగర్ కు చెందిన మహమ్మద్ అతీక్ 35.500, రూ 3:మహమ్మద్ షరీఫ్ 37.500 రూపాయలు 4:రహమత్ నగర్ కు చెందిన సాబేర బేగం 50.000 రూపాయలు చెందిన %జవీ=ఖీ% చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేసిన కార్పొరేటర్ సిఎన్ రెడ్డి..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిది పథకం పేదలకు వరం లాంటిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పాల్గొన్నారు.




## రహమత్ నగర్ ఇంప్రూవ్మెంట్ జంక్షన్ ఏర్పాటుకు కు నిధులు మేయర్ కి వినతి పత్రం .. సీ ఎన్ రెడ్డి

హైదరాబాద్..జులై 10 (వాయిస్ టుడే )జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లోని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశంలో, రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మరియు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు సి ఎన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రహమత్ నగర్ డివిజన్‌కు సంబంధించిన పలు కీలక అంశాలను వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రహమత్ నగర్ జంక్షన్ ఇంప్రూవ్మెంట్ నిధులు విడుదల చేయాలనీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి కి విన్నవించారు..

## గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయలలో ప్రత్యేక పూజలు

### :- రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతపూర్ డివిజన్‌లో గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక సాయిబాబా దేవాలయలలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని స్వయంగా పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “గురుపౌర్ణిమ అనేది గురువుల మహత్యాన్ని గుర్తు చేసుకునే పవిత్ర దినంగా, జీవితాన్ని మార్గదర్శకంగా నడిపించే గురువుల ఆప్యాయత, ఆధ్యాత్మికతను మనం ఈ రోజు ద్వారా స్మరించుకోవాలి” అని పేర్కొన్నారు.అంతేకాకుండా, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక హారతులలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వెంకన్న, లక్ష్మణ్ ,శివ కిట్టు ,గణేష్, మహేష్ ,ప్రసాద్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– గురు పౌర్ణమి సందర్భంగా నాచారం డివిజన్ బారాస పార్టీ సీనియర్ నాయకులు గౌడెల్లి రామకృష్ణ నివాసంలో ఏర్పాటుచేసిన గురు పౌర్ణమి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బట్టల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజన్ నాయకులు పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.**

## ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజు

పటాన్‌చెరు మండలంలోని శివనగర్ గ్రామంలో ప్రతి ఏడాది ఉర్సు ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఏడాది కూడా అదే తరహాలో గ్రామస్థుల సమిష్టి శ్రద్ధతో ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు మాదిరి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముస్లిం సోదరులు ఆయనకు శాలువా కప్పి, సన్మానిస్తూ తమ కృతజ్ఞతను తెలిపారు. ప్రజల మతసామరస్యానికి నిదర్శనంగా ఉన్న ఈ ఉత్సవంలో హిందూ, ముస్లిం భక్తులు సమష్టిగా పాల్గొనడం విశేషం. పృథ్వీరాజ్ కూడా మతసామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, ఈ ఉత్సవాల్లో ప్రతి ఏడాది పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో MDR యువసేన సభ్యులు పాల్గొన్నారు.





## మీర్పేట్ హెచ్ బి కాలనీలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలో పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– గురుపౌర్ణమి సందర్భంగా ఈ రోజు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ ,వెంకటేశ్వరనగర్ కాలనీ సాయిబాబా దేవస్థానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పూజానంతరం పరమేశ్వర్ రెడ్డి సద్గురువుల ఆశీస్సులు తీసుకొని, అందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంజయ్య గారు శ్రీనివాస్ గారు,ఉదయ్ కిరణ్,సురేషగౌడ్.,సురేష్, జెమినీ, కృష్ణ, శ్రీను, ఆకాష్, సునీత, సుబ్బు, శ్రావణగౌడ్, భూపాల్ రెడ్డి, వేణు, కిషోర్, జానీ,ఇతర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనపూర్‌లో ఘనంగా గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ లో గల సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. అనంతరం సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హాజరైన జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, గోపాల్, లక్ష్మణ్, శ్రీశైలం యాదవ్, తదితరులు





## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత..

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జులై 10(వాయిస్ టుడే) ఈరోజు గురు పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోనీ వివిధ ప్రాంతాల్లో సాయిబాబా ఆలయాల్లో జరిగిన గురు పౌర్ణమి వేడుకల కార్యక్రమాలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగనాయప్రసాద్, మాజీ కార్పొరేటర్ సుజాత, నాయకులు బొబ్బ శ్రీనివాస్, ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, అజయ్ వర్మ, శ్రీశైలం యాదవ్, మల్లేష్ మరియు స్థానిక నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



## గురు పౌర్ణమి సందర్బంగాలిస్వామి వారిని దర్శించుకొని తదుపరి అన్నదాన కార్యక్రమంలో చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 10(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లోని బౌద్ధ నగర్ సాయి బాబా ఆలయం లో గురు పౌర్ణమి సందర్బంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొని.. వెన్నెల గడ్డ చెరువు వద్ద వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో గురుపాదక పూజ కార్యక్రవ ం లో పాల్గొని.. వెన్నెల గడ్డ సాయిబాబా ఆలయం లో గురు పౌర్ణమి సందర్బంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

## గురుపౌర్ణమి సందర్బంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 10(వాయిస్ టుడే): (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) ఈ రోజు గురు పౌర్ణమి పర్వదినం సందర్బంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరధిలోని బాచుపల్లి KRCR కాలనీ లో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో లిపాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, NMC అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బల్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మౌలిక సదుపాయాల కొరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించిన కె . వి. ఆర్ మల్లంపేట్ వాసులు

కుత్బుల్లాపూర్ జులై 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని కె . వి. ఆర్ వ్యాలీ వాసులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య ఉందని లినియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి లి దృషిటికి రాగ సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి త్వరలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో NMC అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవం రెడ్డి, పద్మ రావు, మనోజ్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, రాజేష్, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరి వర్ధన్ రావు, సుజిత్, పవన్, కిరణ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## గురు పౌర్ణమి పూజల్లో పాల్గొన్న దేదీప్య రావు

జూబ్లీహిల్స్ 10 జులై (వాయిస్ టుడే): గురు పౌర్ణమి సందర్భంగా గురువారం వెంగళరావు నగర్ డివిజన్లోని జిపిఎస్ టెంపుల్ మరియు సాయిబాబా టెంపుల్ లో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు ప్రజలందరిపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో వెంగళరావు నగర్ జనరల్ సెక్రెటరీ వేణు ముదిరాజ్. విజయ్ ముదిరాజ్.. పవన్ ముదిరాజ్.. సత్యనారాయణ. జహంగీర్ ఇతరులు పాల్గొన్నారు..

# రామచంద్రాపురం ఇక్రిసాట్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం

## పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం : రామచంద్రపురం డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి ఆనుకొని డైమండ్ పాయింట్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని రహదారి విస్తరణలో భాగంగా ఇక్రిసాట్ రైల్వే ఫెన్సింగ్ చౌరస్తాలో ఏర్పాటు చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, జాతీయ రహదారి సంస్థ అధికారులతో కలిసి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని డైమండ్ పాయింట్ హెూటల్ వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మరొక చోటుకు తరలించాల్సి వస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, ఆయా దళిత సంఘాల ప్రతినిధులతో చర్చించిన అనంతరం విగ్రహ ఏర్పాటునకు తుది నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ డిఈ రామకృష్ణ, సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, పరమేష్ యాదవ్, దళిత సంఘాల ప్రతినిధులు రుద్రారం శంకర్, కావలి శ్రీ రాములు, తదితరులు పాల్గొన్నారు.



# శరవేగంగా గ్రామాల అభివృద్ధి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో 62 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు..

జిన్నారం : నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన, 41 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు, 11 లక్షల రూపాయలతో పుట్టిగూడలో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని కాలనీలలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకొని..త్వరితగతిన ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, పంచాయతీరాజ్ డిఈ సురేష్, గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్, వడ్డే కృష్ణ, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గాంధీభవన్‌లో జగ్గారెడ్డి టీపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్

ఉమ్మడి హైదరాబాద్ జిల్లా సమావేశం నిర్వహించాను.. హైదరాబాద్ జిల్లా పార్టీ కమిటి ల పై చర్చించాము. 15 నియోజకవర్గాలు, 2పార్లమెంట్ లు ఉన్నాయి.

ఎమ్మెల్యే, ఎంపీ గా పోటీ చేసిన, డీసీసీ అధ్యక్షులు, సీనియర్,ముఖ్య నాయకుల అభిప్రాయం తీసుకున్నాను..నాయకులు ఇచ్చిన పేర్లు తీసుకున్నాము.. కమిటీలలో బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ,మహిళ అన్ని కులాల వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.. రేపు మూడు జిల్లాలకి సంబందించిన అబ్జర్ వర్లు,పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి లతో సమావేశం ఉంటుంది. మొదటి నుండి పార్టీ లో ఉన్న వారికీ ఫస్ట్ ప్రియారిటీ ఉంటుంది..పార్టీ మారి వచ్చిన వారికీ సెకండ్ ప్రియారిటీ ఉంటుంది.. లిస్ట్ కూడా ఇలాగే ప్రిపేర్ చేస్తాము. ముందుగా లిస్ట్ ఇంచార్జి ఇచ్చిన తర్వాత TPCC చీఫ్, ఇంచార్జి పర్మిషన్ తో డివిజన్ వారి సమావేశాలు నిర్వహిస్తాం



# గురు పౌర్ణమి సందర్భంగా సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

పఠాన్ చెరువు పట్టణం శాంతినగర్ లో ఉన్న పుట్టపర్తి సాయిబాబా మందిరంలో సత్య సాయి సేవ సమితి,అధ్యక్షులు, రాంరెడ్డి, కన్వీనర్ రామకృష్ణారెడ్డి, పెద్దలు శ్రీరామచంద్ర మూర్తి, సేవా సమితి సభ్యు ల ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు, అనంతరం ఇరువూరు మాట్లాడుతూ అందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు గురు పౌర్ణమి అనేది ప్రతి సంవత్సరం ఆషాడమాసం శుక్లపక్ష పౌర్ణమి రోజున జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ జ్ఞానాన్ని ప్రసాదించిన గురువులకు కృతజ్ఞతలు తెలిపే రోజు ఈ రోజు,పటాన్ చేరులో సత్య సేవ సమితి స్థాపించి 28 సంవత్సరాలు అవుతుంది, మందిరాన్ని నిర్మించి 23 సంవత్సరాలు పూర్తవుతుంది ప్రతి సంవత్సరం నవంబర్23 న పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాము, ఈరోజు గురు పౌర్ణమి సందర్భంగా మందిరం అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూజలు అభిషేకాలు, రుద్ర పారాయణం, సాయి వ్రతాలు, కనుల విందుగా భక్తుల సమక్షంలో నిర్వహించడం జరిగింది, ఇక్కడికి వచ్చినా భక్తులు సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యా సేవా సమితి అధ్యక్షులు,సభ్యులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు

# కల్వకుంట్ల కవిత పోరాట ఫలితమే 42శాతం బీసీ ల రిజర్వేషన్

## యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట కో కన్వీనర్ గొరిగే నర్సింహా కురుమ



సికింద్రాబాద్/మేడిపల్లి, జులై 10 (వాయిస్ టుడే ప్రతినిధి): కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో యునైటెడ్ పూలే ఫ్రంటు జాగృతి పోరాట ఫలితం గానే 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ సాధించాం అని గొరిగే నరసింహ కురుమ చెప్పారు. యునైటెడ్ పూలే ఫ్రంటు రాష్ట కో కన్వీనర్ గొరిగే నర్సింహా కురుమ మాట్లాడుతూ... బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ల అమలుకు క్యాబినెట్ ఆర్డినెన్స్ ఇవ్వడంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎనలేని కృషి చేశారనీ, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రౌండ్ టేబుల్ సమావేశాలతో పాటు ఇందిరా పార్కు వద్ద సభతో విస్తృతంగా పోరాటం చేస్తూ రైల్ రోక్ కార్యక్రమానికి సైతం పిలుపునివ్వడం ద్వారా సాధ్యం అయ్యింది ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి బీసీ కులాల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

# నేడు అధికార భాష హిందీ స్వర్ణ జయంతి ఉత్సవాలు...




సికింద్రాబాద్, జులై 10 (వాయిస్ టుడే ప్రతినిధి): హిందీ అధికారిక భాషా విభాగం 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ భాష స్వర్ణజయంతి ఉత్సవాలు నేడు గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు అధికారిక భాషా విభాగం సంయుక్త కార్యదర్శి డాక్టర్ మీనాక్షీ జాలీ తెలిపారు. శుక్రవారం కవాడీగూడ లోని సీజీఓ టవర్స్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. అధికార భాషా విభాగాన్ని 1975 జూన్ 26 న ఏర్పాటు చేశామని, ఈ యేడాది తో 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా గతనెల 26 న ఢిల్లీలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. దక్షిణ్ సంవాద్ వేడుకల పరంపరలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లో ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు పాల్గొంటారన్నారు. దక్షిణ భారతదేశంలో వివిధ రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు, స్కాలర్లు, భాష పట్ల ఉత్సాహం కనబరచే వారు పెద్ద సంఖ్యలో హాజరు అవుతారని, వారిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటకలతో పాటు పుదుచ్చేరీకి చెందిన వారు ఉంటారన్నారు. స్వర్ణోత్సవ సంవత్సరం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల విజేతలను ఈ వేడుకలో సత్కరించనున్నట్లు తెలిపారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలను నెలకొల్పాలి: కుందారం గణేష్ చారి



సికింద్రాబాద్, జులై 10 (వాయిస్ టుడే ప్రతినిధి): భవిష్యత్తు వర్తమానం గురించి తెలియజేసిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలను ప్రతి గ్రామంలో నెలకొల్పాలని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కోరారు. స్వామి చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకొని సమాజంలో జరుగుతున్న అసమానతలను అరికట్టాలని పేర్కొన్నారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం రామోజీ లక్ష్మీ వెంకటేశ్వర చారి దంపతులు 10 కిలోల నవగ్రహ వెండి పాదుకలను జీడిమెట్లలోని వీరబ్రహ్మేంద్రస్వామి కి బహుకరించారు. ఈ కార్యక్రమానికి గణేష్ చారి ముఖ్యఅతిథిగా హాజరై పాదుకలను తల మీద పెట్టుకొని గుడిలోకి తీసుకెళ్లి వేద పండితులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ భరత్ సింహారెడ్డి, టెంపుల్ చైర్మన్ కృష్ణమాచారి, శ్రీనివాస్ చారి, వీరబ్రహ్మం, వలబోజు నరసింహాచారి, డి రాజేష్ చారి, బాల చారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాల్లో ఘనంగా భక్తి శ్రద్ధలతో వ్యాస జయంతి, గురుపౌర్ణమి వేడుకలు

## కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



కూకట్ పల్లి: జులై 10(వాయిస్ టుడే): వ్యాస జయంతి, గురుపౌర్ణమి సందర్భంగా మూసాపేట్ వార్డు కార్యాలయంలో భారతీయ జనతా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పాల్గొని ఉపాధ్యాయులకి శాలువాతో సన్మానించి, మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువే ఆధారం ఒక సాధారణ మామూలు కుటుంబం నుంచి వచ్చే వ్యక్తినైనా విద్యాబుద్ధులు నేర్పి వాళ్లని ఉన్నత శిఖరాలకు చేర్చే మనసున్న వ్యక్తి ఉపాధ్యాయులు అన్నారు, ప్రతి రంగంలో ఏదో ఒక రూపంలో మనకు సహాయం చేస్తూ వారి విలువైన మాటలతో ఆ వృత్తిలో మనం నిలదొక్కుకునేందుకు సహకరించిన ప్రతి ఒక్కరూ మనం గురువుగానే భావించాలన్నారు, నాటి గురుకుల వ్యవస్థలో వేద పండితులు ఋషులు మునులు ఈ జీవనశైలి ఏ రకంగా ఉండాలి ఈ సంస్కృతి సాంప్రదాయాన్ని ఏ రకంగా కాపాడాలి ఈ దేశంలో ఉన్న ప్రజలంతా వసుదైక కుటుంబం అనే నినాదంతో ఏ రకంగా జీవించాలనే ఆలోచనను కల్పించిన వ్యక్తులు గురువులన్నారు, గురువు లేకుంటే గమ్యం లేదు గమనం లేదు బతుకు భారం జీవితం అందాకారం కాబట్టి నేటి యువత విద్యార్థులు మీ గురువులను గౌరవించండి మీ భవిష్యత్తుకు గొప్పనైన పునాదిని వేసుకోండి అనే నినాదాన్ని సూచించారు. ప్రపంచానికి నాగరికత అంటే ఏంటో తెలియని సమయంలో ఈ దేశం నాగరికత నేర్పింది అన్న విషయాన్ని నేటి యువత గుర్తుతేరగాలని గురువుల్ని గౌరవిద్దాం ఈ దేశాన్ని సుసంపన్నమైన దేశంగా ఈ దేశాన్ని మానవతా విలువలు కలిగిన దేశంగా ప్రపంచ దేశాలు కీర్తించేలా గురువులు ప్రయత్నించాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్కూల్ ప్రిన్సిపల్ ధన దుర్గ, పంచశీల స్కూల్ శ్రీనివాస్, స్వర్ణాంజలి స్కూల్ ప్రిన్సిపల్ అలీస్, ప్రిన్ స్కూల్ ప్రిన్సిపల్ యూనిస్, వంశధార స్కూల్ ఉపాధ్యాయులు మరియు బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, రాష్ట్ర డేటా సెల్ నాయకులు విజయ భవాని, రాష్ట్ర లీగల్సేల్ నాయకులు సద్గుణ రెడ్డి, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షులు పండగ జానకి , మహిళా మోర్చా జిల్లా నాయకులు శోభ రాజన్, వాసవి, రాజేశ్వరి, బాలమణి, రాధిక, ఉమా చంద్రకళ, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మైనార్టీ మోర్చ డివిజన్ అధ్యక్షులు దాసరి అబ్బాస్ జిల్లా నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి సేవా దళ్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు



వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 10: వరంగల్ సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వరంగల్ ఎల్లంబజార్లోని సాయి సేవాదళ్ మందిరంలో గురువారం గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో 24 గంటలు ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి అఖండ ఏకనామ మహా యజ్ఞంతో పాటు సాయి నాధుడికి వివిధ రకాల ఫలాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమానికి వరంగల్ ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రం పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవాదళ్ అధ్యక్షులు ఆరుట్ల శ్రీనివాస్, ఇరుకుల నాగేశ్వరరావు, పబ్బా కిషోర్, ఉమా మహేశ్వర గురుస్వామి తోపాటు సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.



## భారత్ వికాస్ పరిషత్ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 10: భారత్ వికాస్ పరిషత్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. గురువారం హంటర్ రోడ్డు నంది హిల్స్ లోని భారత్ వికాస్ పరిషత్ జిల్లా కార్యాలయంలో బీవీపీ స్థాపన దివస్ బివిపి ఫౌండేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ 1963 జులై 10న డాక్టర్ సూరజ్ ప్రకాష్ తొలిసారిగా ఢిల్లీలోని భారత్ వికాస్ పరిషత్ అనబడే సేవా సంస్థను స్థాపించినట్లు తెలిపారు. కార్యదర్శి కే సత్యనారాయణ మాట్లాడుతూ భావసారుభ్యత కలిగిన పలువురు పెద్దలు సమాజసేవ చేయటం అనే భావనను ముందుంచిన వ్యక్తి డాక్టర్ సూరజ్ ప్రకాష్ అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సూరజ్ ప్రకాష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. గురువారం గురు పౌర్ణమి పురస్కరించుకొని గురువులను, తల్లిదండ్రులను పూజించు కోవాలని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ బాధ్యులు బి.ఎన్.రెడ్డి, జైపాల్ రెడ్డి, కమలామనోహర్, చంచల్ అ గర్వాల్, వివేకానంద ప్రసాద్, దామోదర్, రామానుజన్, కేశవరెడ్డి, మాధురి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేది బోనాల పండుగ

### ఎమ్మెల్సీ విజయశాంతి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి: జులై 10(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ప్రముఖ నటి విజయశాంతి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయాల వద్ద సౌకర్యాల కోసం ప్రభుత్వం విడుదల చేసిన చెక్కులను సంబంధిత ఆలయ కమిటీలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ప్రముఖ నటి విజయశాంతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఆషాడ మాసంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేది బోనాల పండుగ అని ఆషాడ పండుగ బోనాలు జరుపుకోవడానికి ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో ఆషాడ తొలి పండుగ బోనాల పండుగ నిర్వహన కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భద్రకాళి అమ్మావారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 10: శ్రీ భద్రకాళీ శాకాంబరీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి కొండా సురేఖ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండా సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పూజించిన మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు పోవాలని మంత్రి కొండా సురేఖ ప్రార్థించారు.

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి నీ సన్మానించిన వరంగల్ తూర్పు మైనార్టీ నాయకులు

### – ఈద్గాల అభివృద్ధికి నిధుల మంజూరు పట్ల కృతజ్ఞతలు.

వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 10: వరంగల్ తూర్పు లోని పలు ఈద్గాల అభివృద్ధికి మంత్రి కొండా సురేఖ నిధులు మంజూరు చేసినందుకు గాను మాజీ ఏమ్మెల్సీ కొండ మురళీధర్ ను వరంగల్ తూర్పు మైనారిటీ నాయకులు గురువారం నాడు అయన నివాసం కలసి తమ కృతజ్ఞతలు తెలిపారు. కిలా వరంగల్ ఈద్గాకు కోటి రూపాయలు, మట్టేవాడ ఈద్గాకు కోటి రూపాయలు, ఎల్బీనగర్ ఈద్గాకు 60 లక్షల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయించినందుకు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ఎం ఏ కె తన్వీర్ ఆధ్వర్యంలో శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఏకే తన్వీర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఈద్గాల అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయని, మంత్రి కొండా సురేఖ కృషి వల్ల నిధుల మంజూరు అయ్యాయని ధన్యవాదాలు తెలిపారు





## కల్తీ కల్లు బాధితులందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలి

### టి. బిజెపి అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు

### కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు

కూకట్పల్లి, జులై 10(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషాగూడ కల్తీ కల్లు కాంపౌండ్ హరే రామకాంపౌండ్ లో కల్తీ కల్లు తాగి పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచంద్రారావు పరామర్శించారు, ఆసుపత్రిలో బాధితులకు అందుతున్న వైద్యంపై ఆయన ఆరా తీశారు, అండగా ఉంటామని బాధితులకు హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా రామచంద్రారావు మాట్లాడుతూ రోజువారి కూలిపని చేసుకొనే వారు కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురవ్వడం బాధాకరమని అన్నారు, వీరందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలిని.. ఇప్పటికే కల్తీకల్లు వల్ల ముగ్గురు చనిపోయారని సమాచారం ఉన్నట్టు తెలుస్తోంది, ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం ఇక్కడచాలా స్పష్టంగా కనిపిస్తోందని అయిన ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందించాలని, బాధితులందరికీ మెరుగైన వైద్యం ప్రభుత్వమే పూర్తిగా ఉచితంగా అందించాలని అదేవిధంగా సమగ్ర విచారణ జరిపి ఇందుకు కారణమైన వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఒబిసి మోర్చా సభ్యులు ఆనంద్ గౌడ్, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు గురుప్రసాద్, పవన్ తదితరులు పాల్గొన్నారు



## గురు పౌర్ణమి మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, జులై 10(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ 2వ రోడ్డు లో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం కమిటీ అధ్యక్షులు ఎల్ .నాగేశ్వరరావు, ఎల్ . రాజా ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గురుపౌర్ణమి మహోత్సవ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, పోలేబోయిన శ్రీనివాస్, అడబాల షణ్ముఖ, దొరబాబు , పున్నారావు, మద్దాల సుబ్బారావు, పులి మురళి ,సుంకర సాయి, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## ఆషాఢమాసంలో భోనాల పండుగ సందర్భంగా చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్సీ విజయశాంతి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్పల్లి, జులై 10(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని గురువారం ఆషాడ బోనాల జాతర పండుగ సందర్భంగా దేవాదయ ధర్మాదయ శాఖ నుండి ఖర్చుల నిమిత్తం మూసాపేట లోని శ్రీ లష్మినరసింహ స్వామి ఆలయంలో ప్రభుత్వం చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ విజయశాంతి టిఫిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరై కూకట్ పల్లి లోని వివిధ దేవాలయాలకు చెక్కులు అందచేశారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఎమ్మెల్సీ విజయశాంతి మరియు బండి రమేష్ చేతుల మీదుగా కూకట్ పల్లి లోని చిత్తారమ్మ తల్లి ఆలయానికి బోనాల పండుగ ఖర్చుల నిమిత్తం చెక్కును రామాలయం రినోవేషన్ కమిటి సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు, మేకల సుదర్శన్ అందుకున్నారు.



## ఎంపీ వద్దిరాజు ఖమ్మం వరప్రదాత షిర్డీసాయి మందిరంలో ప్రత్యేక పూజలు

ఖమ్మం గాంధీచౌక్ వద్ద కొలువైన వరప్రదాత షిర్డీసాయి మందిరంలో 15వ గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ఆలయ కమిటీ ఛైర్మన్,ప్రముఖ వ్యాపారవేత్త వేములపల్లి వెంకటేశ్వర రావు ఆహ్వానం మేరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర భక్తిశ్రద్ధలతో సాయిబాబాకు దీపారాధనతో ప్రత్యేక పూజలు చేశారు.వేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు ఎంపీ రవిచంద్ర అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు.ఎంపీ రవిచంద్ర కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర రావు-సామ్రాజ్యలక్ష్మీ దంపతులను శాలువాతో సత్కరించి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు హాజరయ్యేందుకు వచ్చిన ఎంపీ వద్దిరాజు,ఆయన సన్నిహితులు ఆకుల గాంధీ,శీలంశెట్టి వీరభద్రం, మహంకాళి రాజశేఖర్ తదితరులకు వెంకటేశ్వర రావుతో పాటు కమిటీ సభ్యులు నిరంజన్,జగన్, ప్రసాద్, నాగేశ్వరరావులు సాదర స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు,దేవుళ్ల చిత్రపటాలను బహుకరించారు.



## బ్రెయిన్ స్ట్రోక్‌తో చనిపోయిన స్నేహితుని కుటుంబానికి స్నేహితుల చేయూత

నాయకన్ గూడెం (వాయిస్ టుడే) జూలై 10: కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన చిలక బత్తిని శేషయ్య S/o ముత్తయ్య, వయస్సు. 49,హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఆయన దశ దిన కార్యక్రమాలు అన్ని గ్రామస్థులు మరియు బంధువుల ఆర్థిక సహకారంతో జరిపించారు. తండ్రి చావుతో కూతురు చదువు ఆగిపోవొద్దు అని ఆయన 1989-1990 బ్యాచ్ స్నేహితులు అందరూ కలిసి 56616/- (యాభై ఆరు వేల ఆరు వందల పదహారు రూపాయలు) చందాలు వేసుకొని గురువారం శేషయ్య భార్య చంద్రకళకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో వారి గురువులు బట్టారు సార్, దేవదానం సార్ స్నేహితులు సంపత్ అయ్య, కాసాని సైదులు, కందిబండ శ్రీధర్, ఉసిరికపల్లి వాసు, అప్పారావు, వీరన్న, గౌస్, జోగయ్య చారి, పాపారావు, ఉపేంద్రమ్మ, లలిత, జయశ్రీ, కొల్లు ఉమ పాల్గొన్నారు.



## రాజేందర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం నందు మద్రాస్ తండా మాజీ సర్పంచ్ రాజేందర్ ను జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత గురువారం పరామర్శించారు. ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడిన రాజేందర్ ను కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ అధైర్య పడవద్దని, అన్ని వేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మర్ల వరప్రసాద్, బాధవత్ శివ, సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల మల్టీ డే కేర్ సెంటర్ కొరకు దరఖాస్తుల స్వీకరణ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 10: జిల్లాలో వయోవృద్ధుల కొరకు మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ నడుపుటకు స్వచ్ఛంద సంస్థలు సీనియర్ సిటిజన్ అసోసియేషన్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జే.యమ్.స్వర్ణలత లెనిన తెలియజేశారు . మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ నిర్వహించే వారు తెలంగాణ సొసైటీ రిజిస్ట్రేషన్ 2001 లేదా ద కంపెనీస్ యాక్ట్ 1956 లేదా ఇండియన్ ట్రస్టు యాక్ట్ 1882 ద్వారా రిజిస్టర్ అయి ఉండాలి. ఎన్.జి.ఓ. లేదా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఓల్డ్ ఏజ్ హెూమ్ లేదా చిల్డ్రన్స్ హెూమ్ లేదా షెల్టర్ హెూమ్స్ నిర్వహించడంలో కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. ఎన్జీవో లేదా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ బ్లాక్ లిస్టులో ఉండడం, ఫైనాన్సియల్ ఫ్రాడ్ కేసుల్లో ఉండటం వంటి దరఖాస్తులు తిరస్కరించబడును. ఆసక్తి గల ఎన్జీవో లేదా సీనియర్ సిటిజన్ అసోసియేషన్స్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ పెట్టుకొనుటకు దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ వారి కార్యాలయం, ఐ.డి.ఓ.సి. పాల్వంచ నందు ఈ నెల 15 వ తేదీ లోగా అందించవలసిందిగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము . వివరముల కొరకు 630 198 1960, 833 100 6010 నంబర్లను సంప్రదించగలరు.






# వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవం ముష్కమల్ల సుధాకర్ పటేల్

### వరంగల్లు జిల్లా మున్నూరుకాపు సంఘం బలోపేతానికి కృషి

### నూతనంగా ఎన్నికైన వరంగల్ జిల్లా అధ్యక్షుడు ముష్కమల్ల సుధాకర్

వరంగల్:వాయిస్ టుడే: వరంగల్ జిల్లా మున్నూరుకాపు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, నూతనంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎన్నికైన ముష్కమల్ల సుధాకర్ పటేల్ అన్నారు. గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్నూరు కాపు సంఘం బలోపేతానికి వరంగల్ జిల్లాలోని అన్ని మండలాలు గ్రామ స్థాయిలో మున్నూరుకాపు కుల బాంధవ్యులు అందరిని ఏకతాటిపైకి తీసుకొస్తానన్నారు. మున్నూరుకాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ

సుమారు 11 సంవత్సరాల తర్వాత వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ముష్కమల్ల సుధాకర్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తనను ఎన్నుకున్నందుకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ పటేల్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాల నవీన్ రాజు పటేల్ కి జిల్లా మున్నూరు కాపు ముఖ్య నాయకులందరికీ కుల ప్రతి నిధులందరకి ముష్కమల్ల సుధాకర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ పటేల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేసారు. వరంగల్‌లో మున్నూరు కాపు బాల బాలిక హాస్టల్ కమ్యూనిటీ హాల్‌కు ఎకరం స్థలం భవన నిర్మాణం కొరకు రాష్ట దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ని కలిసి త్వరలో వినతిపత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, పటేల్ రాష్ట్ర కార్యదర్శి బండి రమేశ్, పటేల్ వగిలి శెట్టి సుధాకర్, కంచి మనోహర్, బొరిగం భాస్కర్, దొరం ఆనంద్, వానం శ్యామ్, ముష్కమల్ల దేవేందర్, చెర్కులపల్లి సతీష్, గొట్టే వెంకన్న,తోట తిరుమల్, పటేల్ కోల కృష్ణ, గోపు రఘుపతి, మరియు మున్నూరు కాపు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు విస్తరించాలి: వై.వి



నడిగూడెం, జులై 10(వాయిస్ టుడే ప్రతినిధి): యూపీఏ వన్ ప్రభుత్వంలో, వామపక్షాలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని, కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని, దీనికి వ్యతిరేకంగా రైతాంగాన్ని, కూలీలను సమీకరించి సమరశీల పోరాటాల నిర్వహించనున్నట్లు రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు తెలిపారు. ఉపాధి హామీ పనులతో చేపట్టిన పంట కాలువలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు విస్తరించి దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని కాపాడాలని, సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు పరిశ్రమ హెూదా కల్పించి, ఎన్నికలకు ముందు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీల మేరకు రుణ విముక్తులను చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## గురు పౌర్ణమి సందర్భంగా క్రీడాకారులకు ఘన సన్మానం


సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-10 వాయిస్ టుడే: గురు పౌర్ణమి పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, బిజెపి సుల్తానాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి, కందునూరి కుమార్ లు స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, సీనియర్ క్రీడాకారుడు బైరగోని రవీందర్, అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్, సీనియర్ క్రీడాకారుడు దాసరి ప్రసాద్ లను క్రీడాకారులకు మెమొంటోలు , బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ, గురువులు చూపే మార్గం, జీవితం విజయవంతం చేయాలని ఆశిస్తూ, అజ్ఞానంలో ఉన్న మనల్ని జ్ఞాన దీపంతో సన్మార్గం వైపు నడిపించే గురువులకు పాదాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అజ్జు, ఎలగందుల మల్లేశం, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు..

# పార్టీ సమావేశాలకు పిలువకపోవటమే కార్యకర్తలు కు మీరు ఇచ్చే గౌరవం మా అధినేత చంద్రబాబు ఆదేశాలు పట్టించుకోరా

### అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తే గెలిచాక దూరం పెడతారా

### కేసరపల్లి కి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు ఆవేదన

తెలుగుదేశం పార్టీలో నాయకులకు,కార్యకర్తలకు సరైన గౌరవం ఇవ్వాలని లేకుంటే చర్యలు తప్పవని సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పదేపదే హెచ్చరిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు అమలు చెయ్యటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల సమయంలో పార్టీ గెలుపు కోసం శ్రమించి,కష్టపడిన నాయకులను,కార్యకర్తలను పట్టించుకోకుండా వదిలెయ్యటం తో గన్నవరం లో వర్గ విబేధాలు మొదలయ్యాయి. పార్టీ సమీక్షలు, సమావేశాలకు టిడిపి గెలుపు కోసం పనిచేసిన కీలక నేతలను,కార్యకర్తలను పిలువ కపోవడంతో వివాదాలు తలెత్తుతున్నాయి.ఇందుకు నిదర్శనం గురువారం కేసరపల్లి లో జరిగిన టిడిపి నాయకులు సమావేశమే...లిశుక్రవారం కేసరపల్లి గ్రామంలో జరగనున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గడప గడపకు కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన సమావేశం రసాభాసగా మారింది.. ఇదే నిదర్శనం.. ఈ సమావేశం కు తమకు తమకు సమాచారం ఇవ్వకుండా





ఎలా నిర్వహించారని సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రత్యర్థులను నిలదియ్యటం తో వివాదం చెలరేగింది. మమ్మల్ని పిలవాల్సిన అవసరం లేదా అని సీనియర్లు నాయకులు,కార్యకర్తలు నిలదీశారు, ఎమ్మెల్యే వెంకట్రావు మిమ్మల్ని పిలవద్దని చెప్పారు, అందుకే మిమ్మల్ని ఆహ్వానించలేదని కించపరిచే విధంగా మాట్లాడడం,దురుసుగా ప్రవర్తించడం ఆగ్రహానికి గురి చేసింది. వివాదం చెలరేగింది. దీంతో సమావేశం అర్థాంతరంగా ముగిసింది.లి దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ప్రభుత్వం తలపెట్టిన గడప గడపకు కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే వెంకట్రావు కేసరపల్లి లో ప్రర్యటించనున్నారు.ఇందులో భాగంగా ఒక వర్గం సీనియర్ నాయకులకు తెలియకుండా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న మాజీ ఎంపీపి పొట్లూరి బసవరావు,గ్రామ పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ జాస్తి శ్రీధర్ బాబు,నాయకులు శొంఠి కిషోర్ వెళ్లి ప్రత్యర్థులను ప్రశ్నించారు. ఎమ్మెల్యే వెంకట్రావు మిమ్మల్ని పిలవద్దని చెప్పారు మమ్మల్ని ఎం చేయమంటారు వారు చెప్పటంతో మమ్మల్ని మేము పార్టీ గెలుపు కోసం చంద్రబాబు గెలుపు,ఎమ్మెల్యే గెలుపు కోసం పనిచేయటం మేము పనిచేయటం మేము చేసిన తప్పా అని ఆవేదన వ్యక్తంచేశారు. బసవరావు తరుపున ఉన్న కార్యకర్తలు జరుగుతున్న సన్నివేశం చూసి ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మాకు తెలియకుండా, మమ్మల్ని ఆహ్వానించకుండా కార్యక్రమాలు చేపడితే అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 11 జూలై 2025



## వేద పండితులు బ్రహ్మశ్రీ గూడ జగదీశ్వర శర్మ ఆశీస్సులు తీసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

### భారత దేశం గొప్ప గురు పరంపర కలిగిన దేశం

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

కరీంనగర్, జూలై 10(వాయిస్ టుడే): గురు పౌర్ణమిని పురస్కరించుకొని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వీణవంక మండల కేంద్రానికి వేద పండితులు బ్రహ్మశ్రీ గూడ జగదీశ్వర శర్మ ను సత్కరించి, ఆశీస్సులును తీసుకున్నారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా సాధువులు, స్వామీజీలు, గురువులు, సాంప్రదాయ సాంస్కృతిక కలల మాస్టర్లు, పాఠశాలలో పదవ పురస్కారాలు పొందిన ఉపాధ్యాయులను సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకునే కార్యక్రమాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే వీణవంక మండల కేంద్రానికి చెందిన గురువులు, వేద పండితులు గూడ జగదీశ్వరశర్మనుమర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సత్కరించి, ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ తల్లిదండ్రులు, ఆచార్య లు మొదటి గురువులని, జన్మనిచ్చిన తల్లిదండ్రులు ,అజ్ఞానం నుండి జ్ఞానాన్ని , చీకటిని నుండి వెలుగును ప్రసాదించిన గురువులు దైవంతో సమానమని చెప్పారు. రాధికా భారతదేశ ఒక గొప్ప గురుపరంపర కలిగిన దేశంగా ఉందన్నారు. కేవలం సాధారణ వ్యక్తులకే కాకుండా గురు శిష్య పరంపర వేద కాలం నుంచే ఉందని , సప్త ఋషులకు మహాదేవుడు శంకరుడు గురువుగా ఉన్నారని, శ్రీరామచంద్రునికి వశిష్ఠుడు విశ్వామిత్రుడు , శ్రీకృష్ణునికి సాందీపని మహర్షి, భీష్మునికి పరుశరాముడు , అర్జునుడికి ద్రోణుడు, ఆదిశంకరులకు గోవిందా చార్యులు,రామానుజుడికి పంచాచార్యులు, హిందూ హృదయ సామ్రాట్ శివాజీకి సమర్థ రామదాసు, వివేకానందునికి రామకృష్ణలది గురు శిష్య బంధమేనన్నారు. గురువు లేనిదే మానవ జీవితం వ్యర్థం లాంటిదన్నారు.గురు పౌర్ణమి సందర్భంగా గురువులందరికీ వందనాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.వేద వ్యాసుని జన్మదినం,గురు పౌర్ణమి సందర్భంగా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలో ప్రముఖ వేద పండితుడు పురాణం మహేశ్వర శర్మ ని , శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ ని , మహిళా డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్, డి, వరలక్ష్మి ని,శిశు మందిర్ ప్రధానాచార్యులు రాజమౌళిని మలయాళ సద్గురు గీతా మందిర్ ,శ్రీశ్రీశ్రీవిష్ణు సేవానంద గిరి స్వామి ని, యోగా గురువు కుమార్ మహర్షిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురు పౌర్ణమి జిల్లా కన్వీనర్ నరహరిలక్ష్మారెడ్డి, కో కన్వీనర్ పోలు సత్యనారాయణ, బిజెపి నాయకులు మాజీ వైస్ మేయర్ గుగ్గిల రమేష్ , పుప్పాల రఘు, అవదుర్తి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, పోరెడ్డి శ్రీధర్,పొన్నాల రాము,విష్ణు ప్రసాదరావు, నరేష్,ప్రతాపరెడ్డి, వినీత్,రాజు, విద్యాసాగర్,శంకర్ పాల్గొన్నారు



## సాయిబాబా గుడిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మానకొండూర్, జూలై 10(వాయిస్ టుడే): గురు పౌర్ణమి పురస్కరించుకొని మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామంలోని సాయిబాబా మందిరంలో మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ,ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదాలు అందజేశారు. అంతకు ముందు ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,వాల అంజిత్ రావు, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, చెలిగంటి సంపత్, ముక్కెర సతీష్ కుమార్, ఎం రామకృష్ణ, కోంద్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, మాతంగి సహదేవ్,అంజయ్య, కనకం కుమార్, గొల్లెన కొమురయ్య, కుంభం చిరంజీవి, బాకారపు రమేశ్, సునీల్, గట్టు శ్రీధర్, మహేందర్ గౌడ్, రావుల రవిగౌడ్, రమణ పాల్గొన్నారు.



## సనాతన హిందూ మతం విశ్వ శాంతిని కోరుతోంది

**శ్రీమాన్ బ్రాహ్మనందగిరి స్వామీజీ**

కరీంనగర్, జూలై 10(వాయిస్ టుడే): హిందూ మతం సనాతనమైనది, విశ్వ శాంతిని ఆకాంక్షించే ఏకైక మతం అని కరీంనగర్‌లోని పరందామాశ్రమానికి చెందిన శ్రీ శ్రీ బ్రహ్మనందగిరి స్మామిజీ అన్నారు.వ్యాస పూర్ణిమ శుభ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ విభాగం నిర్వహించిన కార్యక్రమంలో స్వామీజీ గారికి పాద పూజ చేసి, గురు పరంపరకు నిదర్శనంగా శాలువాతో సత్కరించి పూలు, పండ్లు, దక్షిణ సమర్పించి ఆశీస్సులు తీసుకున్న సందర్భంగా ప్రవచనం చేసి మాట్లాడుతూ, నాటి గురువులు దక్షిణా మూర్తి, విశ్వామిత్రుడు, వ్యాస మహర్షి, శంకరాచార్య లాంటి ఎందరో మహా గురువులు సత్య ధర్మాల మార్గాలను హితబోధ చేశారని,అలాంటి గురువులు చూపిన బాటన నడవడమే కలియుగ మానవాళి కనీస బాధ్యత అని హితబోధ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రిన్సిపాల్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహా భారతం,18 పురాణాలు, వేదాలను నాలుగు విభాగాలుగా సామవేదం, ఋగ్వేదం, అథర్వవేదణ,యజుర్వేదాలుగా విభజించి తర్వాత మానవ తరాలకు అందించారని గుర్తు చేశారు. గురువులకు గురువైన వేద వ్యాస మహర్షి సప్త చిరంజీవుల్లో ఒకడిగా మనతోనే ఉన్నాడని తెలిపారు. గీత మందిరానికి చెందిన శ్రీ శ్రీ విష్ణు సేవానందరగిరి స్వామికి గురు వందనం చేశారు. ఈ సందర్భంగా కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డితో పాటు విహెచ్‌పి బాధ్యులు విహెచ్‌పి గోరక్ష రాష్ట్ర కమిటీ సభ్యులు కోమళ్ల రాజెందర్ రెడ్డి,రాష్ట్ర గోరక్ష కమిటీ మెంబర్ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఏ విద్యాసాగర్ , సహ కార్యదర్శి తోట రాజెందర్, గుండా రాధాకిషన్ స్వామి, విహెచ్‌పి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని గురువులను పాద పూజ చేశారు.

# చదువును మించిన ఆస్తి లేదు : యార్లగడ్డ

(కృష్ణా జిల్లా )గన్నవరం : సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి యార్లగడ్డ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గతంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు వారసత్వంగా ఎక్కువ మొత్తంలో ఆస్తినిచ్చేవారని ప్రస్తుత పరిస్థితుల్లో ఆస్తికన్నా విద్యే గొప్పదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చామన్నది ముఖ్యం కాదని ఉన్నత చదువులు చదివించి వారిని జీవితంలో స్థిరపడేలా చేయటమే ముఖ్యమని పేర్కొన్నారు. డబ్బు ఆస్తులు శాశ్వతం కాదని విద్యే శాశ్వతమని ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆస్తిపాస్తులు అన్ని ఒకరోజులో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని కానీ ఉన్నత విద్యను అభ్యసించడం వలన అది జీవితాంతం తోడు గా ఉండటంతోపాటు జీవితంలో స్థిరపడేలా చేస్తుందన్నారు. చదువుకునే టైంలో విద్యార్థులు ఆటపాటలతో ఎంజాయ్ చేస్తే జీవితాంతం కష్టపడాల్సి ఉంటుందని, ఈ వయసులో బుద్ధిగా చదువుకుంటే మంచి ఉద్యోగాలు సాధించి జీవితాంతం సుఖంగా బతుకు వచ్చున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో 20 ఏళ్ల క్రితమే ఐటీ రంగాన్ని విస్తరించడంతో నేడు ఎంతోమంది ఐటీ రంగంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు.



విద్యారంగానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలు చేయడంతో పాటు స్కూలు విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు ఉచితంగా అందించినట్లు చెప్పారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు ఎరిగి విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు ఆకాంక్షించారు. అనంతరం నిడమానూరు గ్రామంలోని నారాయణ జూనియర్ కళాశాలలో పేరెంట్ టీచర్ సమావేశానికి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి రవి, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, పార్టీ నాయకులు గుడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ, మేడేపల్లి రమ, గూడపాటి దుర్గాప్రసాద్, కాసర్నేని రంగబాబు, మద్దినేని వెంకటేశ్వరరావు, జాస్తి విజయభాషణ కుమార్, రిటైర్డ్ లెక్చరర్ గన్నే వెంకట్రావు, విజయకుమార్,తెలుగు యువత నాయకులు పరుచూరి నరేష్, కంచర్ల సూర్య, జనసేన నాయకులు చిమట రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపులు అన్ని రంగాలలో ముందుండాలి

**మాజీ మంత్రి,స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్**

కరీంనగర్, జూలై 10(వాయిస్ టుడే): మున్నూరు కాపులు అన్ని రంగాలలో ముందు ఉండాలని మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న కరీంనగర్ లోని బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించే మున్నూరు కాపు సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ను ఆహ్వానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన చల్ల హరిశంకర్ ను మాజీ మంత్రి గంగుల కమలాకర్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల కమలకర్ మాట్లాడుతూ మున్నూరు కాపులు రాజకీయాలకతీతంగా ముందుకు సాగి,మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిచేందుకు కృషి చేయలని అన్నారు. మున్నూరు కాపు కుల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మున్నూరు కాపు సంఘ%శీ% తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన చల్ల హరి శంకర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. మున్నూరు కాపు సంఘ%శీ%ఆధ్వర్యంలో భవిష్యత్ లో చేయవలసిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నలువల రవీందర్, ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, సత్తినేని శ్రీనివాస్, బొల్లం లింగ మూర్తి, దామెర కొండ సంతోష్ పటేల్, అమర్, కుల బాంధవులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి

**గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్**



కరీంనగర్, జూలై 10(వాయిస్ టుడే): జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను,వారి తల్లిదండ్రులను నట్టేట ముంచుతున్న ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలలపై చర్య తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షుడు బోడా మోహన్ నాయక్ అధ్యక్షతన జరిగిన గిరిజన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఒలంపియాడ్, ఇంటర్నేషనల్, టెక్నో, లిటిల్ ఫ్లవర్ ఇలా రకరకాల ముద్దు పేర్లతో దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. అడ్మిషన్ ఫీజు, సాధారణ ఫీజు,అదనపు యాక్టివిటీలు, బుక్స్,డ్రెస్సులు ఇలా రకరకాల పేర్లతో లక్షల్లో దండుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. ప్రైవేట్,కార్పొరేట్ కాలేజీలలో గతంలో ఫీజుల నియంత్రణకు సోమేశ్ కుమార్ కమిటీ సిఫారసులు చేసిన పాటించడం లేదని అన్నారు. ఇంటర్ విద్యకు దాదాపు 5 లక్షలు దోచుకుంటున్నారని ఆరోపించారు. అనుమతి లేని, సరైన సౌకర్యాలు లేని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రభుత్వాన్ని కోరారు.. లేనిపక్షంలో రానున్న కాలంలో ఫీజుల నియంత్రణకు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శివకుమార్, సింహాద్రి, రమేష్,ప్రకాష్ నాయక్, సురేష్, లక్పతి ,కిరణ్ పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీ వద్ద తీన్మార్ మల్లన్న టీం ధర్నా

**ప్రశ్నించిన డాక్టర్లను సస్పెండ్ చేయడం సిగ్గుచేటు.**

**సంఘటనపై రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు నోరెందుకు మేధపలేదని నిలదిసిన అఖిల్ పాషా.**

కరీంనగర్, జూలై10(వాయిస్ టుడే): కరీంనగర్ మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మకల్ గ్రామ శివారు చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీ లో చదువుకుంటున్న ట్రైనీ విద్యార్థులకు రావలసిన స్టైఫండ్ ఇవ్వాలని గత నెల ఒకటవ తేదీన డక్టర్స్ దినోత్సవ రోజు సందర్బంగా యజమాన్యాన్ని అడిగినందుకు 62 మంది జూనియర్ సర్జన్లను సస్పెండ్ జేశారు. ఈ ఘటనపై స్పందించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా తీన్మార్ మల్లన్న టీంతో కలిసి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా చెల్మెడ ఆనందరావు ఆసుపత్రి ముందు నిరసనకు దిగారు. నిరసనలో ట్రైనీ వైద్యులపై వేసిన సస్పెండ్ ను వెంటనే ఎత్తివాలని, వారికి రావాల్సిన స్టైఫండ్ ప్రతి నెల కేటాయించాలని, ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం యాజమాన్యానికి సిగ్గుచేటని నినాదాలు పలికారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు రావాల్సిన స్టైఫండ్ పైసలు మెడికల్ కాలేజీ యాజమాన్యం మింగేయడం సిగ్గుచేటని అన్నారు. గత కొన్నేళ్లుగా ఓపిక పట్టిన ట్రైనీ డాక్టర్లు డాక్టర్ల దినోత్సవం రోజు స్టైఫండ్ చెల్లించాలని అడిగితే జూనియర్ సర్జన్లను సస్పెండ్ చేయడం ఎంత వరకు సరైనది అన్నారు. పైగా విద్యార్థులు మీడియాను సంప్రదిస్తే ఎగ్జామ్స్ అయ్యాక సర్టిఫికెట్లు ఇవ్వమని డాక్టర్లు అయ్యుండి గుండాలలాగ



బెదిరిస్తున్నారని మండిపడ్డారు.ప్రశ్నించే తత్వాన్ని అనగదొక్కే అధికారం మికేవారిచ్చారని అడుగుతూ గత కొన్నేళ్లుగా ట్రైనీ డాక్టర్లకు రావాల్సిన స్టైఫండ్ మొత్తాన్ని అక్రమంగా కాజేస్తున్నారని పోలీసులకు తెలుపుతూ ఈ సంఘటనపై పోలీసులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. కరీంనగర్ నగర నడిబొడ్డున వైద్య విద్యార్థులకు ఇంతటి అవమానం జరిగినా కూడా ఇంతవరకు ప్రతిపక్షాలు కానీ, పాలక పక్షం కానీ, విద్యార్థి సంఘాలు ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. నాయకులు, సంఘాలు కాలేజి యమాన్యం సంకలు నకుతున్నారా లేదా డబ్బులకు అమ్ముడుపోయారా అని మండిపడ్డారు.డాక్టర్లను సస్పెండ్ చేసి వారి ఆత్మగౌరవాన్ని భంగం కలిగించిన చెల్మెడ యాజమాన్యం సస్పెండ్ కు గల కారణాన్ని తెలియజేయాలని అన్నారు. ఇప్పటికైనా కాలేజి యాజమాన్యం బేషరతుగా జూనియర్ సర్జన్లను క్షమాపణ కోరాలని, వెంటనే వారిపై విధించిన సస్పెండ్ ను ఎత్తివేసి, వారికి రావాల్సిన స్టైఫండ్ మొత్తాన్ని ప్రతి నెల అందజేయాలని అన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో సస్పెండ్ కు గురైన విద్యార్థులతో కలిసి మెడికల్ కాలేజిని చుట్టుముడుతామని ఆయన హెచ్చరించారు.నిరసన ఉద్రిక్తం కావడంతో అక్కడికి చేరిన పోలీసులు నిరసన చేస్తున్న తీన్మార్ మల్లన్న టీం సభ్యులను అరెస్టు చేసి స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూత్కూరి మధు, భూతం నాగరాజు, ఉపాధ్యక్షులు ఓర్సు రాజు, దురిశెట్టి చెందు టీం సభ్యులు సిరిసిల్ల అంజయ్య, అనిల్, గణేష్, వసీం ఖాన్, సాయి పాల్గొన్నారు.